

మానుకోటలో 'మెగా రైల్వే డిపో'

రూ.908.15 కోట్లు కేటాయించిన రైల్వేశాఖ

- దోర్నకల్‌కు రూ.48 కోట్లు కేటాయింపు
- ప్రత్యక్షంగా 1000 మందికి ఉపాధి
- పరోక్షంగా 5 వేల మందికి..

5



దళారులకు చెక్..!

- సరుకు అమ్ముకోవాలంటే స్లాట్ బుక్ చేసుకోవాల్సిందే!
- నూతన సాంకేతికతతో పారదర్శకంగా క్రయవిక్రయాలు
- కొనుగోలు వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ నెంబర్ 8897281111 ఏర్పాట్లు
- క్వింటా పత్తికి మద్దతు ధర రూ.8110

కపాస్ కిసాన్ యాప్ ద్వారానే పత్తి కొనుగోళ్లు





పత్తి కొనుగోళ్లపై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ విడుదల చేసిన పోస్టర్

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఈ సీజన్ నుంచి ప్రభుత్వ మద్దతు ధరతో పత్తి కొనుగోళ్లు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారానే సీసీఐ కొనుగోళ్లు చేపట్టనుంది. అందుకోసం కేంద్రప్రభుత్వం నూతన సాంకేతిక విధానం, కొత్త నిబంధనలతో ఈ యాప్‌ను తీసుకువచ్చింది. దళారుల ప్రయేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టేందుకు ఈ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని, ఆ రోజునే రైతు నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి వెళ్లి పత్తిని అమ్ముకునే వీలును ప్రభుత్వం కల్పించింది. పత్తి కొనుగోళ్ల వివరాలను రైతులు తెలుసుకునేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్‌ను 18005995779 కేటాయించగా.. వాట్సాప్ నెంబర్‌ను 8897281111 నెంబర్లను ప్రభుత్వం కేటాయించింది.

సీసీఐ కొనుగోలు కేంద్రాల వివరాలు, వేచిఉండే సమయం, పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల తక్‌పట్టీ వివరాలు, చెల్లింపు స్థితి వంటి అంశాలను రైతులు తెలుసుకోడానికి వాట్సాప్ నెంబర్ 8897281111 ఏర్పాటు చేసింది. రైతులు తమ సమస్యలను పైనతెలిపిన నెంబర్‌లకు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకునే వీలుంది. అంతేకాకుండా కపాస్ కిసాన్ యాప్‌ను రైతులకు తెలియజేసి చైతన్యపరిచేందుకు వ్యవసాయశాఖ మార్కెటింగ్ శాఖకు బాధ్యతను అప్పగించింది. అయితే ఈ ప్రచారం రైతులను చైతన్యపరచడంలో ముందుకు సాగడం లేదు. దీంతో ఈ యాప్ విజయవంతం అవుతుందా.! లేదా? అనేది సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

పత్తికి మద్దతు ధర..

జిల్లాలో ఈ ఏడాది పత్తికి 2025-26 సంవత్సరానికి గాను కేంద్రప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. పింజరకం (బీబీమోడ్) రూ. 8110లు, బీబీఎస్పీఎల్ రూ.8060, ఎంఈసీహెచ్ రకం పత్తి రూ.8010 లుగా ప్రకటించింది. తేమశాతం 8 నుంచి 12 శాతం లోపే ఉండాలి.

యాప్ నమోదు ఇలా..

రైతులు తప్పనిసరిగా అండ్రాయిడ్ ఫోన్ కలిగి ఉండాలి. గూగుల్ ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.. మోబైల్ నెంబర్‌తో ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత రైతు పేరు, పుట్టిన తేదీ, జెండర్, కులము, చిరునామా, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, పట్టాదారు పాస్‌పుస్తకం నెంబర్, సర్వే నెంబర్, భూమి వివరాలు, పత్తి సాగు చేసిన వివరాలను నమోదు చేసుకుని సంబంధిత అన్ని జిరాక్స్ కాపీలను అప్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత పత్తి అమ్మకానికి స్లాట్ బుక్ చేసుకోవాలి. ఏ సీసీఐ సెంటర్‌లో పత్తిని అమ్ముతున్నామో ముందుగా బుక్ చేసుకోవాలి. తద్వారా రైతుకు సమయం ఆదా అవుతుంది.

యాప్ విజయవంతం అయ్యేనా.!

మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా వ్యవసాయం చేసేది గిరిజనులే.! వారు నిరక్ష్యరాసులు అత్యధికంగా ఉన్నారు. అలాంటి రైతులకు అండ్రాయిడ్ ఫోన్ అంటే తెలియదు. ఫోన్ కూడా ఉండదు. దీంతో రైతులు పత్తి అమ్మకానికి స్లాట్ బుక్ చేసుకోవాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మరొకరిపై ఆధారపడి ఉండాలి. అండ్రాయిడ్ ఫోన్ లేనివారు వ్యవసాయశాఖకు చెందిన ఏఈవోలు, వ్యవసాయశాఖ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని చెబుతున్నారు. అంతేకాకుండా ఈ యాప్‌ను ప్రచారం చేసి, రైతుల్లో అవగాహన కల్పించిన బాధ్యత వ్యవసాయశాఖపై ఉంది. అలాంటి ప్రచారం మంగళవారం ఒక్కరోజే కేసముద్రంలో ప్రచారం చేసారే తప్ప ఎక్కడా ప్రచారం చేయలేదు. దానికి తోడు బుధవారం నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వ్యవసాయాధికారులను ప్రత్యేక డ్యూటీలు పడ్డాయి. దాంతో కాపాస్ కిసాన్ యాప్‌ను పత్తి కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను ప్రచారం ముందుకు కదిలే అవకాశం లేకుండాపోయింది.

84,854 ఎకరాల్లో పత్తి సాగు..

ఈ ఏడాది మహబూబాబాద్ జిల్లాలో 84, 854 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. 58,544 మెట్రిక్ టన్నుల దూది దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ

(మిగతా 6లో..)



మానుకోటలో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారి మధుసూన్‌రాజుకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఎర్ర మల్లయ్య

స్థానిక పోరుకు బ్రేక్

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత
- జిల్లాలో మొదటి రోజు ఒక్క జడ్పీటీసీ, 5 ఎంపీటీసీ స్థానాలకు దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు విధించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఎలక్షన్లు తాత్కాలికంగా నిలిచిపోయాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఉదయం 10.30 గంటలకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను సైతం విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీలోనూ తీర్మానం చేశారు. ఇందుకుగాను బీసీలకు 42శాతం రిజర్వే షన్లు కల్పిస్తూ జీవో 9ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇదే జీవో ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం జీవో 9ఆధారంగా ఎన్నికల వెళ్లేందుకు సిద్ధమైంది. ఇదే క్రమంలో సెప్టెంబరు 29న షెడ్యూల్ విడుదల చేయగా గురువారం నోటిఫికే షన్ జారీ చేసింది. కాగా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ తీర్పును వెలువ రించింది. దీంతో ఎన్నికల నిర్వహణకు బ్రేక్ పడినట్లయింది.

నామినేషన్ల పర్వం షురూ..

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి

(మిగతా 6లో..)



మహబూబాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న రాష్ట్ర అబ్జర్వర్ నర్సింహారెడ్డి

అక్రమ కేసులను ఎత్తివేయాలి

సీపీఐ మాజీ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులకు మద్దతుగా నిలిచిన వారిపై నాటి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని సీపీఐ మాజీ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి కోరారు. ఆర్టీసీ కార్మికోద్యమ కేసులో మానుకోట జిల్లా కోర్టుకు గురువారం సీపీఐ శ్రేణులు అజయ్‌సారథిరెడ్డి, పాటు పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, ఎమ్డీ. ఫాతిమా, మంద శంకర్‌తో పాటు మరికొంత మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక మంది ఉద్యమకారులపై అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా 50 రోజుల పాటు సీపీఐ, ఏఐటీయూసీ పోరాటాలు కొనసాగించిందని చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం పెద్దవంగర మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అట్టర్ ప్లాప్ అయ్యిందన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని ధ్వజమెత్తారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు అమలు చేయలేక మూడున్నరేళ్ల ముందే కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నుడుస్తున్నది ప్రజాపాలన కాదని.. పేద ప్రజలను దోచే పాలన నడుస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలు బీఆర్ఎస్, కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అటకెక్కాయని, 420 హామీలు గాలిలో కలిశాయని, ఆ పార్టీపై ప్రజలకు విశ్వాసం పోయిందని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండానే ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడంతో పాటు అందురూ భాగస్వాములు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను, ఆ పార్టీ దొంగ హామీలను ప్రజల్లో ఎండగట్టేది బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గడపగడపకూ వివరించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్య, యాదగిరిరావు, శ్రీరాం సంజయ్, సమ్మయ్య, వెంకన్న, రాము, అశోక్, రవి, వెంట్రామయ్య, రాము, శ్రీనివాస్, పటేల్, భాస్కర్, రాజేందర్, రాము, గంగాధర్, కుమార్, రఘు, హరీష్, వేణు, సతీష్, రాంమూర్తి, అనిల్, మహేష్, సుభాష్, అనుదీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- బహుజన పూజారుల శివసత్తుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు



సమావేశంలో మాట్లాడుతున్న బాబురావు మహారాజ్

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో నిలబడి తమ సత్తా చాటాలని బహుజన పూజారుల శివసత్తుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు మహారాజ్ అన్నారు. మహబూబాబాద్ మండలం ఉత్తరతండా శివారు గుర్రాలగుట్ట తండాలో బహుజన పూజారుల శివసత్తుల సేవా సమితి రాష్ట్ర కమిటీ సమమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో శివసత్తులకు పదిశాతం రిజర్వేసన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన శివసత్తులకు, బహుజన పూజారులకు, సాధు సంత్‌లకు రూ.10 వేల జీవనభృతిని ఇవ్వాలన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో శివసత్తులు పోటీ చేయనున్నారని ప్రకటించారు. బానోత్ బద్రిస్వామి, మంగి, వెంకన్న, సుమన్, వీరన్న, బాలు, సరిత, నరేష్, మంగమ్మ, పద్మ పాల్గొన్నారు.

ఖైదీలు హక్కులను వినియోగించుకోవాలి

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

6



సబ్ జైలులో ఖైదీలతో మాట్లాడుతున్న మహ్మద్ అబ్దుల్ రఫీ







హామీలు నెరవేర్చని ప్రభుత్వం

- అసత్య ప్రచారాలతోనే కాంగ్రెస్ అధికారంలోకి.. ● మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్



గూడూరులో కాంగ్రెస్ బాకీ కార్డులను చూపుతున్న శంకర్‌నాయక్, బీఆర్ఎస్ కార్యకర్తలు

గూడూరు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : అసత్య హామీల ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గూడూరులో గురువారం బీఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నేరవేరలేదన్నారు. ప్రజలందరికీ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డులను చూపి, ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించాలన్నారు. స్థానిక ఎన్నిక ల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఖాసీం, మాజీవైస్ ఎంపీపీ ఆరె వీరన్న, బానోత్ నర్సింహనాయక్, సంపత్‌రావు, సురేందర్, యాకయ్య, ఎల్లయ్య, రహీం, మహేందర్, అనిల్, సుధాకర్‌రావు, రాములు, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

- కేసముద్రం : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటు వేయాలని అడిగే కాంగ్రెస్ నాయకులకు వారి హామీల బాకీకార్డును చూపి నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. కేసముద్రంలోబీఆర్ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన బాకీకార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన

(మిగతా 6లో..)



పొత్తులతో సంబంధం లేకుండా సిద్ధం కావాలి

• సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌రెడ్డి

మరిపెడ రూరల్, అక్టోబరు 9 (అక్టోబరు): స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రాతినిధ్యం పెంచే విధంగా పొత్తులతో సంబంధం లేకుండా పోటీకి సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మరిపెడ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జగర బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ పొత్తుతో సంబంధం లేకుండా పోటీ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజా వ్యతిరేకత, బీజేపీ అవలంబిస్తున్న మతతత్వ, నియంతృత్వ విధానాలను ప్రతిఘటించే విధంగా వారికి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీపీఐ అభ్యర్థులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, గాడిపల్లి వెంకన్న, తురక రమేష్ పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

• మండల విద్యాశాఖాధికారి బుదారపు శ్రీనివాస్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈవో శ్రీనివాస్

పెద్దవంగర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని మండల విద్యాశాఖాధికారి బుదారపు శ్రీనివాస్ అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో గురువారం ఎస్‌జీఎఫ్‌ఐ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు యువతలో పోటీతత్వం, స్నేహభావం పెరుగుతుందని అన్నారు. గ్రామాల్లోని యువకులు సమాజ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యం పెంచుకొని రాణించాలని కోరారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే క్రీడల్లో రాణిస్తేనే ఉన్నత చదువుల్లో క్రీడలతో మంచి పునాది వేసినట్లు అవుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి విద్య, ఉద్యోగాల్లో మెండుగా అవకాశాలు లభించి బంగారు భవిష్యత్ ఉంటుందని ఎంఈవో తెలిపారు. అండర్-14, అండర్-17 బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జోనల్, జిల్లా స్థాయితోపాటు రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కంచర్ల ప్రభాకర్, సురేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ వైపు తాజా మాజీల చూపు

• రెడ్యానాయక్ సమక్షంలో ఇద్దరు మాజీ సర్పంచ్‌ల చేరిక

దంతాలపల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : దంతాలపల్లి మండలంలోని వివిధ పార్టీల సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీ వైపు చూస్తున్నట్లు సమాచారం. కాగా, గురువారం నిదానపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెండ్యాల నరేష్ మాజీ మంత్రి డీఎస్.రెడ్యానాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈనెల 5న రెడ్యానాయక్ దంతాలపల్లిలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైతం లక్ష్మీపురం తాజా మాజీ సర్పంచ్ నల్ల తారమ్మభిక్షంతో పాటు ఆగపేట, నిదానపురం గ్రామాల నుంచి వందకు పైగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. గత రెండేళ్లుగా మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో నెలకొంటున్న వర్గాల నేపథ్యంలో ఓ నాయకుడితో పాటు ముఖ్య కార్యకర్తలు సైతం రెడ్యానాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. పలుమార్లు ప్రస్తుత ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేక పార్టీలు మారే సమస్య వచ్చిందనే ఆరోపణలుసైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికే మండలంలోని లక్ష్మీపురం, నిదానపురం తాజా మాజీ సర్పంచులు రెడ్యానాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మరో వారంలో కల్లా పదిమందికి పైగా తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే మాజీ మంత్రి రెడ్యానాయక్ ఈనెల 5న దంతాలపల్లిలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని డోర్నకల్ నియోజకవర్గంలో ఏడు జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకొని తెలంగాణ చరిత్రలోనే నిలుస్తానని వాగ్దానం చేయడం పలువురిని ఆలోచనలో పడేసింది. దీంతో బీఆర్‌ఎస్ పాత, కొత్త నాయకుల్లో రెడ్యానాయక్ జోష్ నింపినట్లైంది. కాగా, మండలంలో రానున్న రోజుల్లో నెలకొనే పరిణామాలు ఎలా ఉంటాయనేది వేచి చూడాల్సిందే.



మాజీ మంత్రి డీఎస్.రెడ్యానాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నిదానపురం తాజా మాజీ సర్పంచ్ పెండ్యాల నరేష్

మనస్తాపంతో భర్త ఆత్మహత్య

తొర్రూరు రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యో తి): కుటుంబకలహాలతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వెల్పుల సురేష్ (35) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే గత కొద్ది రోజులుగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్తాపం చెందిన సురేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. సాయంత్రం ఇంటి పక్క వారు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఆ సమయంలో భార్య రాజేశ్వరి ఊర్లో లేదని గ్రామస్థులు తెలిపారు. సురేష్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ఉపేందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సురేష్ మృతదేహం

సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి



విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్

పెద్దవంగర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఏసీడీపీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర మండల అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జునచారి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణానికి లయన్స్ క్లబ్ సేవలు ఎంతో అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్ననాటి నుంచి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో లయన్‌క్లబ్ ప్రతినిధులు చిదిరాల నవీన్, దామెర సరేష్, మధుసూధన్‌రెడ్డి, ముత్తినేని శ్రీను, కేశబోయిన సుభాష్, సతీష్, సూపర్‌వైజర్ శోభ, అంగన్‌వాడీ టీచర్ల శ్రీదేవి, సునిత, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ప్రజలకు వరం

తొర్రూరు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం అని తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా పాలన అందించడమే సమాచార హక్కుచట్టం ఉద్దేశ్యమని తెలిపారు. ఆర్టీఐ చట్టాన్ని అమలు చేసేలా ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ నర్సయ్య, ఆర్ఐ నజీముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలి

• పీహెచ్‌సీ వైద్యాధికారి నందనదేవి

తొర్రూరు, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి నందనదేవి అన్నారు. గురువారం తొర్రూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల కలిగే నష్టాలపై జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ మరణాలలో 25 శాతం మందికి పొగాకు కారణం అవుతుందని, ప్రతి ఏటా 10లక్షల మంది పరోక్షంగా సిగరెట్‌పొగ ద్వారా మృతి చెందుతున్నారని తెలిపారు. విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి పోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, కానిస్టేబుల్ రవీందర్, అనిత, శ్రీలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నందనదేవి

అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలి

పెద్దవంగర, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. గురువారం మండలంలోని చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్, వడ్డె కొత్తపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంను మండల ఇన్‌చార్జి విజయ్‌పాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండల, గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అభివృద్ధి, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశాల్లో సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూనాయక్, ప్రవీణ్‌రావు, మురళి, గోపాల్‌నాయక్, శ్రీనివాస్, లింగమూర్తి, హరికృష్ణ రవీందర్‌రెడ్డి, సైదులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

చిన్నగూడూరు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్ అన్నారు. మండలంలోని గుండంరాజుపల్లి సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం, డబ్బులకు లొంగకుండా నిజాయితీ పరులకు ఓటు వేయాలని కోరారు. ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థులను ఆదరించాలని అన్నారు. ఈ సమావేశంలో కాగిత వీరయ్య, కందునూరు సుధాకర్, వీరన్న, లింగన్న, వీరమల్లు, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాతున్న సీపీఎం నాయకుడు మోహన్

నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

బయ్యారం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను గురువారం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల జనరల్ పరిశీలకుడు ఏనుగు నరసింహారెడ్డి పరిశీలించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన ఆయన ఓటర్ల జాబితా, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని రిటర్నింగ్ అధికారులను ఆదే శించారు. కార్యక్రమంలో అబ్జర్వర్ నోడల్ అధికారిణి క్రిష్ణవేణి, జిల్లా పరిష త్ సీఈవో పురుషోత్తం, బయ్యారం తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో దైవాదీనం పాల్గొన్నారు. కాగా, నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద బయ్యారం సీఐ రవికుమార్ నేతృత్వంలో ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది నిర్వహించిన బందోబస్తును మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి పరిశీలించారు.

‘దొంతి’కి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కొత్తగూడ, అక్టోబర్ 9 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కొత్తగూడ, గంగారం మండలాల కాంగ్రెస్ నాయకులు గురువారం హన్మకొండలో పరామర్శించారు. మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందారు. కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. దొంతి మాధవరెడ్డిని పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షుడు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, డీసీసీ సభ్యుడు వీరనేని వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, వేలుబెల్లి మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మీ సురేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నేముల ప్రశాంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయినేనీ ప్రశాంత్‌రెడ్డి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు వల్లెపు రంజీత్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు చెన్నూరి మహేందర్ పాల్గొన్నారు.



హన్మకొండలో దొంతి మాధవరెడ్డిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



రమేష్ కుటుంబసభ్యులకు చెక్కు అందిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

డోర్నకల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హన్యతండాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాళ్లపల్లి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం డోర్నకల్ మండలానికి చెందిన పీఆర్టీయూ, యూటీఎఫ్, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హన్మకొండ జిల్లా కమలాపురం మం డలం బత్తినివారిపల్లెలోని రమేష్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం రూ.60 వేలను కుటుంబసభ్యులకు అందించారు. రమేష్ మృతి బాధకరమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రమేష్‌కు ప్రభుత్వ పరంగా అందాల్సిన బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వివేక్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లముడి శ్రీధర్, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ సభ్యులు సీతారాములు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు తలారి విద్యాసాగర్, అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, ప్రభుదాస్, రాములు, బుచ్చయ్య, రాజశేఖర్, సతీష్ పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

కురవి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అలువాల వీరయ్య అన్నారు. కురవిలో గురువారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కురవి మండలంలో జడ్పీటీసీతో పాటు బలపాల, నేరడ, రాజోలు, కందికొండ గ్రామాల్లో సీపీఎం అభ్యర్థులు పోటీలో ఉంటారని పేర్కొన్నారు. ఎన్నికల్లో డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే కమ్యూనిస్టులను ఆదరించి గెలిపించాలన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి రాయల మనోహర్, నాయకులు నల్లపు సుధాకర్, పోతుగంటి మల్లయ్య, జక్కుల మల్లయ్య, కడియం సత్యం, కట్ల కృష్ణయ్య, మాలోతు కిషన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అలువాల వీరయ్య

కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

కురవి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరడ మోడల్‌స్కూల్‌కు చెందిన బి.నందిని ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైంది. హన్మకొండలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభచూపిన నందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని, రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. నందిని గురువారం మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ వై.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ ఐ.సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.



నందినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్

‘ఎరువులను అధిక మోతాదులో వాడొద్దు’

దంతాలపల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎరువులు అధిక మోతాదులో వాడొద్దని స్థానిక వ్యవసాయాధికారి వాహిని సూచించారు. దంతాలపల్లి రైతు వేదికలో గురువారం ఆమె మాట్లాడుతూ.. రైతులు యూరియాతో పాటు ఇతర ఎరువులను అధికారుల సలహాలు, సూచనల మేరకే వాడాలన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దని అన్నారు. ఆధార్‌కార్డు ప్రకారం రైతులకు ఒక్కో బస్తా యూరియాను ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం త్వరలో కావాల్సిన మేరకు యూరియా పంపిణీ చేయనుందని తెలిపారు. రైతులు నేరుగా తమ ఆధార్ కార్డులతో రైతు వేదికలో ఏఈవోలను సంప్రదించాలన్నారు. రైతులు ఇంట్లో యూరియాను నిల్వ ఉంచుకోకూడదని, అవసరాల మేరకే సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈవో దీక్షిత్‌కుమార్, ఉదయ్‌కిరణ్, పీఏసీఎస్ సీఈవో వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వ వైభవం తేవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

పాలకుర్తి, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. గురువారం పాలకుర్తిలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన గడ్డపై సీపీఎంకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. బూర్జువా, భూస్వామ్య పార్టీల పాలనను చూశారని, మళ్లీ ఈ ప్రాంతంలో సీపీఎం పూర్వ వైభవం కోసం చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏదునూరి మదార్, మాచెర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, బచ్చు శ్రీలత, కొడగాని మల్లేష్, కాకర్ల రమేష్ పాల్గొన్నారు.



పాలకుర్తిలో మాట్లాడుతున్న కనకారెడ్డి


‘కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు’

డోర్నకల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే ఇచ్చిందని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు లకన్‌వ్యాస్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం పొందని బిల్లుతో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాజ్యాంగ పరంగా చట్టబద్ధత లేని అంశంతో ఎన్నికలు నిర్వహిద్దామని ప్రభుత్వం బొక్కబోర్ల పడిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. బేషరతుగా బీసీలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల నిర్వహణలో చిత్తశుద్ధి లేదని మరోసారి రుజువైందని విమర్శించారు.

యువతి అదృశ్యం

డోర్నకల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : డోర్నకల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మన్నెగూడెంలో బుధవారం రాత్రి ఓ యువతి అదృశ్యమైంది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలానికి చెందిన 20 ఏళ్ల యువతి కొన్ని రోజుల క్రితం మన్నెగూడెంలోని తన సోదరి ఇంటికి వచ్చింది. బుధవారం రాత్రి భోజనం అనంతరం అందరూ నిద్రిస్తున్న సమయంలో యువతి అదృశ్యమైంది. కుటుంబసభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వాకబు చేసినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం యువతి కుటుంబసభ్యులు డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు.

గార్ల కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థిగా సుధారాణి



గార్ల అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కట్టా శ్రీనివాసరావు సతీమణి సుధారాణిని గార్ల మండల జడ్పీటీసీ అభ్యర్థిగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ప్రకటించారు. గార్ల మండలం బుద్ధారం గ్రామానికి చెందిన సుధారాణిని రాబోయో జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలపాలని, మండలంలోని 20 గ్రామ పంచాయితీలకు చెందిన గ్రామ శాఖ నాయకులు ప్రతిపాదించడతో అమె పేరు ప్రకటించడం జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి.

సీడబ్ల్యూఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉప్పలయ్య



మరిపెడ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఇండియా(సీఐటీయూ-సీడబ్ల్యూఎఫ్‌ఐ) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెంకు చెందిన కొండ ఉప్పలయ్య గురువారం ఎన్నికయ్యారు. జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారు. వందలాది మంది కార్మికులకు హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం అందే విధంగా పోరాటం చేశారు. ఈ నేపథ్యంలో ఉప్పలయ్యకు రాష్ట్ర కమిటీలో చోటు దక్కిందన్నారు. అనంతరం ఉప్పలయ్యకు మండల భవన నిర్మాణ కార్మికులు వెంకన్న, యాదగిరి, ముత్తయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.



మహబూబాబాద్ రైల్వేస్టేషన్ (ఫైల్)



డోర్నకల్ రైల్వేస్టేషన్ (ఫైల్)

మానుకోటలో మెగా రైల్వే డిపో

- రూ.908.15 కోట్లు కేటాయించిని రైల్వేశాఖ
- డోర్నకల్‌కు రూ.48 కోట్లు కేటాయింపు
- ప్రత్యక్షంగా 1000 మందికి ఉపాధి
- పరోక్షంగా 5వేల మందికి ఆదరవు

మహబూబాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాజకీయాలకు అతీతంగా ప్రయత్నిస్తే సాధ్యం కానిద్దంటూ ఏదీ లేదని మహబూబాబాద్ ప్రాంతానికి తాజాగా మంజూరైన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు రుజువు చేస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా అందరూ ప్రజాప్రతినిధులు, నాయకులు చేసిన ప్రయత్నాలు ఈ ప్రాంత నిరుద్యోగుల, ప్రజల కలలను సాకారం చేస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రం నుంచే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయిన తెలంగాణలో రైల్వేశాఖకు సంబంధించిన పలు అభివృద్ధి పనుల మంజూరీకి స్వరాష్ట్రం సిద్ధించిన దాదాపు దశాబ్దాకాల అనంతరం బీజం పడింది. సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాల పెంపుదల రైల్వే వ్యాగన్లు, ఇంజన్లు మరమ్మతుల కోసం దక్షిణ మధ్యరైల్వే మానుకోటకు ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ ప్రాంతంలో పీవోహెచ్, ఆర్‌వోహెచ్, సిక్ లైన్, సరుకు రవాణా రోలింగ్ స్టాక్ కోసం ట్రైన్ ఎగ్జామినేషన్ సౌకర్యాలతో 'మెగా ఫ్రైట్ మెయింటెన్స్ డిపో' ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల యువత సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తోంది. పనులు వేగవంతం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతోంది.

రైల్వేశాఖ ఉత్తర్వుల మేరకు వరంగల్, మహబూబాబాద్ మధ్య మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం రూ.908.15 కోట్లను రైల్వేశాఖ కేటాయించింది. అంతేకాకుండా సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోని డోర్నకల్‌లో సరుకు రవాణా రైళ్లను పరీక్షించే సౌకర్యాలను పెంచేందుకు కవర్‌షెడ్డు, సిమెంటు కాంక్రీట్‌తో రైలు పట్టాలు (బాలెస్ట్ లెస్ ట్రాక్) ఏర్పాటు కోసం రూ.48 కోట్లు కేటాయించింది. ఈ ప్రాంతంలో మెగా ఫ్రైట్ మెయింటెన్స్ డిపో ఏర్పాటు కోసం 300 ఎకరాల స్థల సేకరణ, ప్రాజెక్టు ప్రణాళిక బడ్జెట్ ప్రతిపాదనలు చేపట్టి నివేదిక ఇవ్వాలని కేంద్రం రైల్వే ఉన్నతాధికారులు దక్షిణమధ్య రైల్వే అధికారులకు ఉత్తర్వులు పంపారు. ఈ మెగా రైల్వే ప్రాజెక్టు ఇక్కడ ఏర్పాటైతే ప్రత్యక్షంగా వెయ్యి నుంచి 1500 మందికి, పరోక్షంగా ఐదు వేల మందికి ఉపాధి లభించనుంది. దీంతో జిల్లాకు చెందిన పలు వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

'మెగా మెయింటెన్స్ ఫ్రైట్ డిపో' అంటే...

స్థూలంగా చెప్పాలంటే సరుకు రవాణా రైళ్ల (ఫ్రైట్ ట్రైన్స్) కోసం పూర్తిస్థాయి పరిశీలన, మరమ్మతులు, నిర్వహణ చేయడానికి అవసరమైన సౌకర్యాలతో కూడిన పెద్ద కేంద్రాన్ని 'మెగా మెయింటెన్స్ ఫ్రైట్ డిపో'ను అంటారు. రోలింగ్‌స్టాక్ అంటే రైలు పట్టాలపై కదులుతూ.. ఉండే లోకోమోటివ్ ఇంజన్‌లు ప్రయాణికుల బోగీలు, సరుకు వ్యాగన్లు, ట్రాక్‌మెయింటెనెన్స్ వాహనాలు, ఇన్‌స్పెక్షన్‌కార్‌లు, క్రేన్ వంటి స్పెషల్ వెహికిల్‌లు ఈ విభాగంలో ఉంటాయి. ఇందులో పీవోహెచ్, ఆర్‌వోహెచ్, సిక్‌లైన్, సరుకు రవాణా రోలింగ్ స్టాక్ కోసం ట్రైన్ ఎగ్జామినేషన్ సౌకర్యాలుంటాయి. పిరియాడిక్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) విభాగంలో రైల్వే బోగీలు, వాగన్లు, ఇంజన్లు పూర్తి తనిఖీతో మరమ్మతు చేసే ప్రక్రియను నిర్వహిస్తారు. వ్యాగిన్లు, ఇంజన్లు ఏడాదిన్నర లేదా నిర్దిష్ట కిలోమీటర్లు నడిచిన తర్వాత ఈ ప్రక్రియను కొనసాగిస్తారు. ఇందులో భాగంగా బ్రేకులు, బేరింగులు, సస్పెన్షన్, కప్లింగ్‌లు తదితర పరికరాలను పూర్తిగా పరిశీలించి, పనికి రానివి ఉంటే కొత్తవి మారుస్తారు. రొటీన్ ఓవర్ హాలింగ్ (ఆర్‌వోహెచ్) ఇది రైల్వే వ్యాగన్లు నిరంతరం సురక్షితంగా నడవడానికి అవసరమైన చిన్న రిపేర్లు, గ్రీసింగ్, ఆయిల్ మార్పులు తదితర సాధారణ రొటీన్ చెకప్‌లు ఇందులో చేస్తారు. 'సిక్‌లైన్' అంటే పాడైన, ధ్వంసమైన రైళ్లు, బోగీలను నిలిపి మరమ్మతులు చేసే ప్రాంతం. ఇది రైల్వేస్టేషన్‌కు దగ్గరగా ఏర్పాటు చేస్తారు. ఇక్కడ చిన్న నుంచి మధ్యస్థ తరహా మరమ్మతులు చేస్తారు. చివరిది 'ట్రైన్ ఎగ్జామిన్ ఫెసిలిటీస్' అంటే రైలు బయలుదేరే ముందు పూర్తిగా చెక్‌చేసే సదుపాయాలు ఉంటాయి. రైలు బ్రేకులు, వీల్ బేరింగులు, కప్లింగులు, లైటింగ్, సిగ్నలింగ్ తదితర అన్నీ వ్యవస్థలను పరిశీలించే సౌకర్యాలుంటాయి. దీని వల్ల సరుకు రవాణా రైళ్లు సురక్షితంగా సమయానికి నడుస్తాయి.


తాళ్లపూసపల్లి సమీపంలో లోకోమోటివ్ పీవోహెచ్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న రైల్వే భూమి

మంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు అంతా..

కేంద్ర మంత్రి నుంచి జిల్లాకు చెందిన రాష్ట్ర అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధుల వరకు ఈ మెగా రైల్వే మెయింటెన్స్ డిపో మంజూరుకు కృషిచేసిన వారే ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన నాయకుల విజ్ఞప్తి మేరకు కేంద్రంలోని అధికార పార్టీకి చెందిన మంత్రి బండి సంజయ్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ కేంద్రానికి లేఖలు రాశారు. మరోవైపు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, రైల్వే ఉద్యోగ సంఘ నాయకులు కూడా ఇక్కడ పీవోహెచ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతులు ఇచ్చారు. వినతుల్లో కోరిన వాటికంటే అదనంగానే ఇక్కడ మంజూరుకావడంతో అటు కేంద్ర బీజేపీ, ఇటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


గతంలో భూపాలపల్లిలో శిక్షణ పొందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం

సేవా స్కౌట్లు ఎక్కడ..?

కుంటుపడిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

- కొరవడుతున్న దేశభక్తి, సేవాభావం
- పెడదారిపడుతున్న యువత

భూపాలపల్లిటౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, దేశ సేవ అందించే సేవా స్కౌట్ల మనుగడ ఎక్కడ అనే ప్రశ్న పలువురి మదిలో మెదులుతోంది. రాను రాను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు కుంటుపడిపోతున్నాయి. అంతేకాదు.. యువతీయువకుల్లో దేశభక్తి, సేవాభావం పెంచే నాథులే లేకుండా పోతున్నారు. వెరసి యువత పెడదారి పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

చిన్న వయస్సు నుంచే బాలబాలికల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవాభావం, మానవతా విలువలు నేర్పించేందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ పనిచేస్తుంది. ఇది పూర్తిగా ఉచిత సేవలు అందించే స్వచ్ఛంద సంస్థ. దీనిని బాలబాట ఉద్యమం అని కూడా అంటారు. బాలుర బృందాలను స్కౌట్స్ బాలికల బృందాలను గైడ్స్ అంటారు. ఈ ఉద్యమాన్ని సర్ రాబర్ట్ బెడన్ పవల్ 1907లో దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్ యుద్ధాల్లో గాయపడిన వారికి సేవ చేయడానికి ప్రారంభమైంది. దేశంలోని నిరక్షరాస్యతను నిర్మూలించడమే కాకుండా, విపత్తులు సంభవించినప్పుడు, ప్రజలు ఆపద సమయాల్లో ఉన్నప్పుడు ఆదుకునే సేవలు చేయడం, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసే కార్యక్రమాలు నిర్వహించడం, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడతారు. వీరికి ఆయుధాలు లేకుండా కర్రను మాత్రమే ధరించి ఈతకొట్టడం, వంతెనలు ఎక్కడం, ప్రథమ చికిత్స వంటి శిక్షణలు కూడా పొందుతారు. ప్రత్యేక దుస్తులు ధరించడం, టీంకు ఒక లీడర్ ఉండడం వీరి ప్రత్యేకత.

నిర్వహణ వీరిదే..

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టీంకు గాను తెలంగాణ రాష్ట్రంలో చీఫ్ కమిషనర్‌గా ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, గవర్నర్‌గా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి ఉంటారు. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షుడుగా, జిల్లా విద్యాశాఖ అధికారి చీఫ్ కమిషనర్‌గా ఉంటారు. అయితే కొంతకాలంగా దీని గురించి పట్టించుకున్న నాథులే కరువయ్యారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలు సైతం కనుమరుగయ్యాయి. యువతలో క్రమశిక్షణ మాట అటుంచితే.. దేశభక్తి పూర్తిగా కోల్పోయే దుస్థితి దాపురించిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

సింగరేణిలో

భూపాలపల్లి జిల్లా అంటేనే సింగరేణి బొగ్గు గనులు. ఇక్కడ గత ఐదేళ్ల క్రితం స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతో చురుగ్గా సాగేవి. గనుల్లో ఏ ప్రమాదం జరిగినా.. వారికి వారివంతు సహాయాన్ని అందించేవారు. అలాగే విపత్తులు జరిగి నప్పుడు మేం ఉన్నామంటూ.. ముందుకు వచ్చేవారు. వివిధ రకాల సేవా కార్యక్రమాలు జరిగేవి. జిల్లాలో రైతుల ఆత్మహత్యలు ఆపేందుకు తనవంతు బాధ్యతగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

వయోజన విద్య, ప్రభుత్వ పథకాలపై అవగాహన, ఎయిడ్స్ నివారణ కోసం అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. దీనికి గతంలో ఇక్కడ సింగరేణిలో పనిచేసిన శ్రీనివాస్ అనే డిస్ట్రిక్ట్ లీడర్ ఇలా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించి తనదైన శైలిని చాటుకున్నారు. కానీ ఇప్పుడు పూర్తిగా కుంటుపడ్డాయి. సింగరేణిలో పనిచేసే కార్మి కుల పిల్లలతో పాటు ఇతర పిల్లలు సైతం మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తీరని నష్టా లను చవిచూస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

గతంలో ఇక్కడ 12యూనిట్లు నడిచేవి. కానీ ఇప్పుడు ఒకే ఒక యూనిట్ మాత్రమే యాక్టివ్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ ఒక్క యూనిట్‌లో 32 మంది సభ్యులు ఉంటారు. దీంతో ప్రజలకు సరైన సేవలు అందడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అలాగే ప్రాంత ప్రజల నోట తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ఆరుగురికి ప్రాణంపోసి.. తాను కన్నుమూసి..

- హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో యువకుడి బ్రెయిన్ డెడ్
- అవయవాల దానంతో ఆరుగురి జీవితాల్లో వెలుగులు
- మృతుడు జనగామ జిల్లా వాసి
- మండేలగూడెంలో యుగంధర్‌కు కన్నీటి వీడ్కోలు


మండేలగూడెంలో గాదె యుగంధర్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు తదితరులు


గాదె యుగంధర్(ఫైల్)

రఘునాథపల్లి, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): తాను కన్నుమూస్తూ మరో ఆరుగురి జీవితాల్లో కొత్తవెలుగులు నింపాడు.. దసరా పండక్కి ఇంటికి వచ్చి హైదరాబాద్ వెళ్తుండగా యువకుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. బ్రెయిన్ డెడ్ అవడంతో పుట్టెడు బాధలో కన్నీటిని దిగమింగి.. కుమారుడి అవయవదానికి తల్లిదండ్రులు ముందుకువచ్చారు. గురువారం అశ్రునయనాల మధ్య జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మండేలగూడెంలో అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.

గాదె మురళీధర్-శోభ దంపతుల ఒక్కగానొక్క కుమారుడు గాదె యుగంధర్ (29) హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. దసరా పండక్కి స్వగ్రామానికి వచ్చిన యుగంధర్ ఈనెల 5న ఆదివారం సాయంత్రం తన మేనబావ చందుతో బైక్‌పై హైదరాబాద్‌కు బయలుదేరాడు. రామంతపూర్ సమీపంలో కంట్లో దుమ్ము పడుతుందని కంటి అద్దాలు పెట్టుకుంటుండగా, ఎదురుగా మరో వాహనం రావడంతో సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. హెల్మెట్ లేకపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఉప్పల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి మరుసటి రోజు (సోమవారం) సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. మూడు రోజులు చికిత్స అందించిన వైద్యులు బుధవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. అవయవాలు దానం చేసి ప్రాణదానం చేయాలని వైద్యులు కోరడంతో యుగంధర్ తల్లిదండ్రులు పుట్టెడు బాధలోనూ ఆరు అవయవాల దానానికి అంగీకరించి ఆదర్శంగా నిలిచారు. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కళ్లు వేరు చేసి అపోలో, కిమ్స్ తదితర ఆస్పత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి కోసం గ్రీన్ ఛానల్ మార్గంలో తరలించి ఆరుగురు రోగులకు అమర్చారు. అనంతరం మృతదేహాన్ని గురువారం మండేలగూడెం తరలించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే యుగంధర్ అయిదు రోజుల వ్యవధిలోనే విగతజీవిగా మారడాన్ని బంధువులతో పాటు గ్రామస్థులు జీర్ణించుకోలేక కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్‌మణికంఠ నివాళులర్పించారు.

పిక్కలు పీకుతున్న వీధి కుక్కలు

- నగరంలో ఎక్కడ చూసినా భౌభౌల స్వైర విహారం
- గ్రేటర్ పరిధిలో 37.625 వీధి కుక్కలు ఉన్నట్టు అంచనా
- ఒకే రోజు చింతల్‌లో 18 మందిపై కుక్కల దాడి
- చింతగట్టు ఏబీసీ సెంటర్ కేంద్రంగా సిబ్బంది సేవలు
- ప్రతిపాదించిన మరో ఏబీసీ సెంటర్ మాటే లేదు



వరంగల్ కార్పొరేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్‌లలో ఎక్కడ చూసినా మందలకొద్ది వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో కుక్కల అరుపులకు కాలనీల ప్రజలు జాగారం చేస్తున్నారు. ప్రధానంగా ఉదయం 5 గంటల సమయంలో ప్రత్యేక అరుపులను సాగదీస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పాదచారులు రోడ్లపై నడవాలంటే వీధికుక్కలతో భయాందోళనలకు గురవుతున్నారు. ఐదేళ్లుగా వరంగల్ ట్రైసిటీస్‌లో వీధి కుక్కల సమస్య తీవ్రతరంగా మారుతోంది. కాలనీలలో స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కలు.. నగర ప్రజలపై దాడులు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. గ్రేటర్ పరిధిలో ఇటీవల చింతల్ ప్రాంతంలో ఒకే రోజు 18 మందిపై వీధి కుక్క దాడి చేసినా ఇప్పటివరకు ఆ ప్రాంతంలో కుక్కలు పట్టడానికి స్పెషల్ డ్రైవ్ చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సమయాల్లో వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా కుక్కకాటు కేసులు ఎంజీఎంతో పాటు సంబంధిత పీహెచ్‌సీలకు వస్తున్నప్పటికీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. కొందరికి సరైన సమయానికి యాంటీ రేబిస్ ఇంజక్షన్లు అందక మరణిస్తున్నట్టు తెలిసింది. ప్రధానంగా స్కూళ్లకు వెళ్లే పిల్లలు, తల్లులు కుక్కకాటుకు గురవుతున్నారు. కొన్ని చోట్ల వీధి కుక్కలు చర్మ సంబంధ వ్యాధుల బారిన పడి ప్రజల మధ్య సంచరిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. చావుదశకు చేరిన వీధి కుక్కలను సుదూర ప్రదేశాలకు తరలించి డిస్పోజల్ చేయాలని సీడబ్ల్యూఎంసీ అధికారులు ఆశిస్తున్నప్పటికీ కొందరు జంతు ప్రేమికులు చట్టాలు, సెక్షన్లు చూపిస్తుండడంతో ఏం చేయలేక చేతులెత్తేస్తున్నట్టు బల్దియా వెటర్నరీ సిబ్బంది తెలిపారు.

బల్దియా వ్యాప్తంగా 37,625 శునకాలు

గ్రేటర్ వరంగల్ 66డివిజన్‌ల పరిధిలోని విలీన గ్రామాలను కలుపుకుని 2025 మార్చి వరకు షై ఎనిమల్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ చెప్పిన లెక్కల ప్రకారం 37,625వీధి కుక్కలు సంచరిస్తున్నట్టు వెల్లడించారు. కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేసినా రెండేళ్లలో కొన్ని మరణించగా, మరో పది వేలు వృద్ధి చెందినట్టు తెలిసింది. చింతగట్టు ఏబీసీ (ఎనిమిల్ బర్త్ కంట్రోల్ సెంటర్) వద్ద ప్రతీ రోజుకు 25 కుక్కల చొప్పున అర్హత కలిగిన పశువుల డాక్టర్లు కుక్కల సంతాన వృద్ధి నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు అసిస్టెంట్లు, 5గురు హెల్పర్లు ఒక కుక్క ఆపరేషన్ కోసం అరగంట కష్టపడి అన్ని జాగ్రత్తలతో శస్త్రచికిత్స చేస్తున్నారు. అక్కడ పని చేసే 12 మంది బిహారీలు నగరంలో వీధికుక్కలను పట్టుకుని ఏబీసీ సెంటర్‌కు తరలిస్తున్నారు.ఇప్పటి వరకు 8ఏళ్లకాలంలో సుమారు 25వేల వీధికుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేష న్లు చేసినట్టు అధికారులు వెల్లడించారు. బల్దియా సంబంధిత అధికారులు వీధి కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నప్పటికీ ఆడ శునకం ఏటా రెండు ఈతలు చేయగా, ఒక ఈత (ప్రసవం)లో కనీసం 5నుంచి 8 పిల్లలు చేస్తుంది. పిల్లలు సైతం ఆరు మాసాలకే ఎదకురావడం అవి కూడా పిల్లలు పెట్టడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో కుక్కలు వృద్ధి చెంది జనావాసాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని డాక్టర్లు చెప్పుకొస్తున్నారు. వర్షాకాలంలో కుక్కలు ఎక్కువ మొత్తంగా క్రాసింగ్ జరగడం వల్ల తిరిగి వర్షాకాలం వచ్చే సరికి వందల సంఖ్యలో వీధి కుక్కలు బయటకు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీధి కుక్కలు గడ్డివాములు, చెట్ల పొదలు, వదిలేసిన పాత ఇళ్లలో ప్రసవించడంవల్ల బర్త్ డేటాను లెక్కించలేకపోతున్నామని డాక్టర్లు చెబుతున్నారు.

రెండో ఏబీసీ సెంటర్ మాటే ఎత్తరు

గ్రేటర్ వరంగల్ నగర పాలం సంస్థ ఆధ్వర్యంలో చింతగట్టు కెనాల్ ప్రాంతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్) 2018లో ఏర్పాటు చేసి అక్కడి నుంచే కుక్కల సంతాన నియంత్రణ చేస్తున్నారు. నగర ప్రజలు కుక్కకాటుకు గురికావడం పట్ల చాలామంది ఫిర్యాదులు చేయడంతో సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కింద రాష్ట్రంలో నాలుగు ఏబీసీ సెంటర్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో రెండేసి సెంటర్లు ఏర్పాటు చేశారు. కాని 14 లక్షల జనాభా కలిగిన వరంగల్ నగరంలో ఒక్క ఏబీసీ సెంటర్ సేవలందించలేక పోతున్నారు. స్వతంత్ర యానిమల్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రస్తుతం వరంగల్ సీడబ్ల్యూఎంసీ వీధి కుక్కల నియంత్రణ కాంట్రాక్ట్ పొందింది. వీరు రోజుకు 50కుక్కలను పట్టుకొచ్చినా 10 నుంచి 20 కుక్కలకు మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతున్నాయి. చాలా కుక్కలు ఆకలితో అలమటిస్తూ కొన్ని అక్కడే మృత్యువాత పడుతున్నాయి. ఒక కుక్కను పట్టుకున్నది మొదలు ఆపరేషన్ చేసి తిరిగి యదాస్థానానికి వదిలి వేసే వరకు రూ.800 వరకు ఇస్తున్నారు. ఐదేళ్ల కిందట మరో ఏబీసీ సెంటర్‌ను ఏనుమాముల ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినా ఆచరణ అసాధ్యం అవుతోంది. పాలకవర్గం, కమిషనర్ ఇతర విభాగాలపై పెట్టిన దృష్టి.. కుక్కలు, కోతుల నియంత్రణపై పెట్టాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కుక్కల సమాచారం ఇవ్వండి ఇలా..



బల్దియా పరిధిలో ఎక్కడైనా ప్రజలపై కుక్కలు దాడి చేసినా, కరిచినా బాధితులు జీడబ్ల్యూ ఎంసీ సిబ్బందికి సమాచారం ఇస్తే తక్షణమే పరిష్కారం జరుగుతుందని చెప్పుకొస్తు న్నారు. ముందుగా స్థానిక మున్సిపల్ జవాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ సూపర్‌వైజర్, వెటర్నరీ డాక్టర్, సీఎంహెచ్‌వోకు ఫోన్‌లో సమాచారం ఇవ్వవచ్చు. వాట్సాప్‌లో తెలుపవచ్చు. లేదా టోల్‌ఫ్రీ నెంబరు 1800 425 1980, 9701999689, 8919130853, ఆరోగ్య శాఖ టోల్ ఫ్రీ నెంబరు 104, ఆస్పత్రి అత్యవసర సేవలు 108 నెంబర్‌లకు ఫోన్ చేయవచ్చు. ప్రజల ఫిర్యాదులు స్వీకరించి న అధికారులు.. వెంటనే సంబంధిత ప్రదేశానికి అక్క డి మున్సిపల్ జవాన్‌ల సహా యంతో బిహార్ యువకులు ప్రత్యేక వాహనాలలో చేరుకుని వీధి కుక్కలను పట్టుకుని ఏబీసీ సెంటర్‌కు తరలిస్తారు. వాటి సంతాన నియంత్రణ ఆపరేషన్‌లు పూర్తి చేసిన తర్వాత ఎక్కడ నుంచి పట్టుకున్నారో అక్కడే వదిలేస్తామని మునిసిపల్ వెటర్నరి అధికారి తెలిపారు.

కేయూ తెలుగు పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు రద్దు?

పారదర్శకంగా జరగకపోవడమే కారణం

కేయూ క్యాంపస్ అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో ఇటీవల నిర్వహించిన పీహెచ్‌డీ అడ్మిషన్ల ఇంటర్వ్యూల ప్రక్రియ రద్దుకు రంగం సిద్ధమైంది. యూజీసీ నిబంధనల మేరకు ఇటీవల సోషల్ సైన్స్, ఆర్ట్స్, సైన్స్‌తో పాటు ఇతర విభాగాల్లో ఖాళీలకు అనుగుణంగా ఆయా విభాగాల డీన్లు నోటిఫికేషన్లు జారీ చేశారు. అయితే ఆర్ట్స్ ఫ్యాకల్టీలో తెలుగు విభాగంలో 4 సీట్లకు అడ్మిషన్ల నోటిఫికేషన్‌ను వెలువరించారు. తెలుగు విభాగంలో 4 సీట్లకు 30 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో 11మంది జేఆర్‌ఎఫ్ (జూనియర్ రిసెర్చ్ ఫెల్లోషిప్ యూజీసీ న్యూఢిల్లీ) పొందిన వారుండగా మరో 19మంది జాతీయ స్థాయి నెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించిన వారున్నారు. అయితే ఇంటర్వ్యూలకు జేఆర్‌ఎఫ్ అర్హత కలిగిన ఒక్కరు, నెట్ అర్హత కలిగిన ఇద్దరు గైర్హాజరయ్యారు.

నిబంధనల మేరకు జాతీయ స్థాయిలో ఫెల్లోషిప్, నెట్, స్లెట్ అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఫెల్లోషిప్‌లో జేఆర్‌ఎఫ్, నెట్, స్లెట్‌తో పాటు యూజీ, పీజీ, ఎంఫిల్, పరిశోధన పత్రాలకు మార్కుల వెయిటేజీలో మొత్తంగా అభ్యర్థుల తుది మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూలకు వర్సిటీతో పాటు ఇతర వర్సిటీకి చెందిన సబ్జెక్టు ఎక్స్‌పర్ట్‌లు ఇంటర్వ్యూల్లో అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా 10 మార్కులను కేటాయిస్తారు.

అయితే నిబంధనల మేరకు తెలుగు విభాగంలో ఇంటర్వ్యూ ప్రక్రియ సక్రమంగా జరుగలేదని వర్సిటీ ఉన్నతాధికారులు గుర్తించారు. మెరిట్‌కు అన్యాయం జరిగిందని అనర్హులను ఎంపిక చేసినట్లు గుర్తించారు. నిబంధనలను అతిక్రమించి అనర్హులను ఎంపిక చేయడం పట్ల వర్సిటీ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడంపై విస్మయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఏ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే అంశం చర్చనీయాంశంగా మారింది. తెలుగు విభాగంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు మళ్లీ ఇంటర్వ్యూలు నిర్వహించి పారదర్శకంగా అడ్మిషన్ల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందచేస్తున్న జిల్లా కురుమ సంఘం నాయకులు

కురుమ కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

గూడూరు, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ కోరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి గురువారం కలిసి వినతిపత్రం అందించి, విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కురుమ కులస్తుల ఓట్లు అధికంగా ఉన్నాయని, ఆయా పార్టీల్లో అభ్యర్థులుగా కురుమ కులస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల ఉపేందర్, కుండె కిషన్, కోరె దేవేందర్, కాలే కుమారస్వామి,పోతరాజు రవి పాల్గొన్నారు.

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం



కేసముద్రం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : సీఐటీయూ అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేసముద్రం మండలం కల్వలకు చెందిన తాడబోయిన శ్రీశైలం నియామకయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞన కేంద్రంలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న ఆ సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలో ఆయన నియామకాన్ని సంఘం అఖిల భారత జాతీయ ఉపాధ్యక్షుడు సాయిబాబా గురువారం ప్రకటించారు.

పత్తిపాకలో పోషణ్ మాసోత్సవం



పోషణ్ మాసోత్సవంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణ శివారు పత్తిపాక-2 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ మాసోత్సవాన్ని నిర్వహించారు. పౌష్టికాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత మాట్లాడుతూ పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆహార నియామాలు వివరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బానుమతి, స్వప్న, అనురాధ, హెల్పర్ మహాలక్ష్మి, ఏఎన్ఎం లలిత, చిన్నారుల తల్లిదండ్రులు నందిని, అనూష రాజమణి, కాంతి, సుమిత్ర పాల్గొన్నారు.

'ప్రహ్లాద్ సేవలు చిరస్మరణీయం'

● మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్



ప్రహ్లాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజేశ్వర్, అధికారులు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ మునిసిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బి.ప్రహ్లాద్ సేవలు చిరస్మరణీయమని స్థానిక మునిసిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో గురువారం దివంగత బి.ప్రహ్లాద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునిసిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్ మాట్లాడుతూ సంఘం నిర్మాణంలో ప్రహ్లాద్ పాత్ర ముఖ్యమని, ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో డీఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, ఆర్వో రఘు, లత, రామంచ సుధాకర్, రమేష్, వెంకటేశ్వర్లు, రాజు, విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల రాజు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు9 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయం ఎదుట గురువారం తెలంగాణ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశాన్ని కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు చాలీచాలనీ వేతనాలతో పని చేస్తున్నారని ఆరోపించారు. కుమ్మరికుంట్ల నాగన్న, ఎల్లయ్య, మనోహర్, సైదులు, శ్రీను, పుష్పరాజ్, జగన్, శ్రీకాంత్, జానీ, పద్మ, వీరన్న, వెంకన్న, రాము, ముత్తమ్మ, విజయ్, అశోక్, రజినికుమార్, శ్రీధర్, పార్నంది కృష్ణ, ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరు

● సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సోమయ్య

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతర పోరు కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో సీపీఎం టూటౌన్ ఏరియా కమిటీ సమావేశాన్ని గురువారం ఇల్లుటూరి లాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలతో దేశం సంక్షోభంలోకి చిక్కుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా టారిఫ్‌లతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పేదలు నివసిస్తున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, హేమానాయక్, బానోత్ వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, వెంకన్న, ఎమ్డీ. రజాక్, ఎస్కే. తజ్జు, మందుల మహేందర్ పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న వల్లభు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : జీవో నెంబర్ 9 పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆరోపించారు. గతంలో 42 శాతం బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొంది గవర్నర్‌కు పంపగా గవర్నర్ అధికారికంగా ఆమోదించలేదని, అలాంటప్పుడు బీసీ రిజర్వేషన్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో చీకటి మహేష్‌గౌడ్, మధన్, సింగారపు సతీష్, అశోక్, సురేష్, సందీప్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు హక్కులను వినియోగించుకోవాలి

● జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఖైదీలు తమ హక్కులను వినియోగించుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మహబూబాబాద్ సబ్ జైలును గురువారం రాత్రి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ సందర్శించి మాట్లాడుతూ విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిలు నేరస్థులు కారని, వారి నేరం రుజువయిన తర్వాత మాత్రమే వారిని నేరస్థులుగా పరిగణిస్తామన్నారు. జైలులో ఉండి కోర్టు కేసుల విచారణ ఎదుర్కుంటున్న ముద్దాయిలు ధైర్యంగా ఉండి నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవాలన్నారు. అవసరమైతే వారికి ఉచిత న్యాయ సహాయం అందించాలన్నారు. జైలులో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను జైలు సూపరిండెంట్ మల్లెల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు.

వామపక్ష సిసలైన నాయకుడు పుసులూరి

● రంగయ్య సంస్మరణ సభలో బాగం హేమంతరావు

బయ్యారం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తుదివరకు వామపక్ష భావజాలంతో పేదల అభ్యున్నతి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన పుసులూరి రంగయ్య సిసలైన వామపక్ష నాయకుడని సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడు బాగం హేమంతరావు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ మండల మాజీ కార్యదర్శి పుసులూరి రంగయ్య సంస్మరణ సభ గురువారం బయ్యారంలో జరిగింది. సంస్మరణ సభకు హాజరైన ఆయన మాట్లాడుతూ అటు పార్టీకి, ఇటు కుటుంబానికి సమ న్యాయంతో వ్యవహరించిన మహనీయుడు రంగయ్య అని కొనియాడారు. పార్టీలకు అతీతంగా సమాజంలో అందరి మన్నలు పొందడమే కాక పార్టీ వీడకుండా తుద వరకు ఒకే పార్టీలో ఉంటూ పార్టీ అభి వృద్ధితో పాటు పేదల అభ్యున్నతికి కృషి చేసిన రంగయ్య సేవలు పలువురికి ఆదర్శప్రాయు డన్నారు. అంతకుముందు రంగయ్య చిత్రపటానికి హేమంతరావుతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాస్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ (ఎంఎల్)-న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఎం జిల్లా నాయకుడు మండా రాజన్న, సీపీఐ నాయకులు అజయ్‌సారథి, శ్రీనివాస్, పద్మ, సుధాకర్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని రంగయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న బాగం హేమంతరావు

బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు విడుదల చేయాలి

● మానుకోట అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల బాధ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లాలోని బెస్ట్ అవెలబుల్ స్కూల్ స్కీం (బీఎస్ఏ) నిధులు విడుదల చేయాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలన్నారు.

బిల్లులు పెండింగ్‌లో ఉండటం వలన పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను పాఠశాలలకు హాజరు కానివ్వడంలేదని, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సదరు విద్యార్థులను న్యాయం చేయాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఐదేళ్లగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు మంజూరు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, ప్రజాసంఘాలు, పార్టీల నాయకులు మాలోతు శాంతికుమార్, సాయికుమార్, వెంకటేష్, సిద్ధార్థ, శ్రీను, జారు ఆజాద్, మధు, వెంకన్న, మహేందర్, కృష్ణ, సురేష్, సైదులు, ఉపేందర్, అఖిల, స్వప్న, వీరన్న, ప్రీతం, మరియా, దివ్య పాల్గొన్నారు.

12 ఏళ్ల నాటి కేసులో నిందితుని అరెస్ట్

కేసముద్రం, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన 12 ఏళ్ల నాటి కేసులో ఆరేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని కేసముద్రం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ క్రాంతికిరణ్ తెలిపిన ప్రకారం. మండలంలోని కాట్రపల్లికి చెందిన బానోత్ మంగుపై 2013లో లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ఈ కేసులో 2019 నుంచి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న నిందితునిపై నాన్ బేయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ మేరకు మంగును పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : కాంగ్రెస్

పాలకుర్తి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచా రం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కోరారు. గురువారం పెద్దతండా(బీ) శివారులోని దుబ్బతండాలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషితో ఇప్పటి వరకు నిరుపేదలందరి ఇందిరమ్మ ఇళ్ల మంజూరి చేశారని తెలిపారు. నాయకులు మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచు పోగు శ్రీనివాస్, రవి ఉన్నారు.

పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలి

● నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమిబసు



సమావేశంలో మాట్లాడుతున్న నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమిబసు

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధనకు రైతులకు అవగాహన కల్పించాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి శ్రీమతి పౌసమిబసు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో వైద్యవిద్య, మహిళా, శిశు సంక్షేమ, డిఆర్‌డీఏ, పశుసంవర్ధక శాఖ అధికారులతో గురువారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమిబసు నీతిఆయోగ్ అభివృద్ధి సూచికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యవైద్య రంగాల్లో గుణాత్మక మెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా అధికారులు కార్యాచరణ కొనసాగించాలన్నారు. ప్రతీ శాఖ నిరంతరం పర్యవేక్షణ, సమగ్ర సమన్వ యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి 10వ తరగతి ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు రావాలన్నారు. యాస్పి రేషన్ అంశాల్లో రాష్ట్ర గవర్నర్ నుంచి అవార్డు తీసుకోవడంపై కలెక్టర్ రాహుల్‌శర్మ, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో మధుసూదన్, ఐసీడీఎస్ పీడీ మల్లీశ్వరి, సీపీవో బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా జనగామ కలెక్టర్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ కల్చరల్, అక్టోబరు 9(ఆంధ్రజ్యోతి): గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఉత్తమ అవార్డును గురువారం అందుకున్నారు. ఆర్టీఐ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించినందుకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లాకు వివిధ అంశాలలో అవార్డులు వస్తున్నందున కలెక్టర్ సారథ్యంలో వివిధ శాఖల అధికారులు పనిచేయడం అభినందనీయమని గవర్నర్ ప్రశంసించారు.

ప్రజాదరణ కోల్పోతున్న ప్రభుత్వం

● జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

● నేను పార్టీ మారుతున్నానడం అబద్ధం

● మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య

జనగామ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా అత్యంత తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాదరణను కోల్పోతోందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆలోచన చేస్తు న్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. గతంలో ఇందిరాగాంధీకి హారతి పట్టిన ప్రజలే ఎమర్జెన్సీ సమయంలో ఓడగొట్టారని, దాని తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు అద్భుతంగా గెలిపించారని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్‌ది ప్రజల ముందుకు రాలేని పరిస్థితి అని ఎద్దేవా చేశారు. జర గబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయభేరి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ విజ యం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సానుభూతి, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పై మైనారిటీల్లో ఉన్న వ్యతిరేకత, సెటిలర్ల ఓట్లు బీఆర్ఎస్‌కు అనుకూ లిస్తాయన్నారు. తాను పార్టీ మారు తున్నానని జరుగుతున్న ప్రచారాలు అవాస్త మని పొన్నాల స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గాడిపల్లి ప్రేమలతా రెడ్డి, పసుల ఏబెల్, బండ యాదగిరిరెడ్డి, తాళ్ల సురేశ్‌రెడ్డి, బైరగోని యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

మతోన్మాద పాలక వర్గ పార్టీలను ఓడించండి

● మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చంద్రన్న

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాదులు, పాలకవర్గ పార్టీలను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాయం చిన్నచంద్రన్న పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలోచంద్రన్న మాట్లాడారు. కొత్తపల్లి రవి, పూనెం ప్రభాకర్, ఆవుల కట్టయ్య, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, ఉమ్మగాని సత్యం, యకయ్య, ఎల్లన్న, జానకీరాములు, వెంకన్న, లచ్చయ్య, రాజు పాల్గొన్నారు.

దళారులకు చెక్.!

(3వ పేజీ తరువాయి)

ముందుగా అంచనా వేసింది. సీసీఐ విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లబ్ధిదారులకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, దళారులు లబ్ధిపొందుతున్నట్లుగా ఆరోప ణలు వస్తునానయి. ఈ నేపథ్యంలో అక్రమాలకు తావివ్వకుండా నూతన సాంకేతికతతో ఈ యాప్ ద్వారా పత్తి అమ్మకాలను పకడ్బందీగా కొన సాగించడానికి ప్రభుత్వం కొనుగోలు చేయడానికి నిర్ణయం తీసుకుంది.

పకడ్బందీగా పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు..

● కామగోని వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి



సీసీఐ పత్తి కొనుగోళ్ల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. కపాస్ కిసాన్ యాప్‌లో రైతులు తప్పనిసరిగా వివరాలను నమోదుచేసుకుని స్లాట్‌బుకింగ్ చేసుకోవాలి. మధ్య దళారుల ఆట కట్టించేందుకు ప్రభుత్వం నూతన యాప్‌ను రూపొందించింది. మధ్యదళారుల ప్రమేయం లేకుండా నేరుగా సీసీఐకి అమ్ముకోవచ్చు. పత్తిని పూర్తిగా శుభ్రంగా ఎండబెట్టి నాణ్యతగా తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుంది.

స్థానిక పోరుకు బ్రేక్

(3వ పేజీ తరువాయి)

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఒక్క జడ్పీటీసీ స్థానానికి, ఐదు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు పడ్డాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఉదయం ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాలో తొలి విడతలో మానుకోట, బయ్యారం, గూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లోని తొమ్మిది జడ్పీటీసీ, 104 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహించనున్నారు. ఈ నెల 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 12న పరిశీలన, 15న ఉపసంహ రణ గడువు విధించారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు అభ్యర్థుల జాబితాను ప్రకటించేలా ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది.

జడ్పీటీసీ స్థానాలకు జడ్పీ కార్యాలయంలో, ఎంపీటీసీ స్థానాలకు ఆయా మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరిస్తున్నారు. మొదటి రోజు మహబూబాబాద్ జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా అమనగల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీవైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య జడ్పీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధూసూదన రాజుకు తమ నామినేషన్లు పత్రాలు అందించారు. బయ్యారం మండలంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి. తొర్రూరు మండలం నాంచారి మడూరు ఎంపీటీసీ స్థానానికి ఒక్క నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై హైకోర్టులో స్టే విధించడంతో ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించడంతో తాత్కా లికంగా నామినేషన్ల ప్రక్రియ నిలిచిపోనుంది. కాగా, మహబూబాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు నర్సింహారెడ్డి పరిశీలించారు.

హామీలు నెరవేర్చని ప్రభుత్వం

(3వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నివర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి, రాష్ట్రంలో ఒక్క రైతుకు కూడా చేయలేదని తెలిపారు. మహిళలకు నెలకు రూ.2500, కల్యాణలక్ష్మిలో రూ.లక్షతో పాటు తులం బంగారం, వృద్ధులు, వితంతులకు పింఛన్లను రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల ఇస్తామని మాట తప్పారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేష్, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, కముటం శ్రీనివాస్, ముత్యాల శివకుమార్, గుగులోత్ వీరునాయక్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, దుబ్బాక వెంకన్న పాల్గొన్నారు.